**KTS GOVERNMENT DEGREE COLLEGE ,RAYADURG**

**BEST PRACTICES**

**విద్యార్థిని, విద్యార్థుల కవితలు**

నా చిట్టి తల్లి

నా చిట్టి తల్లి ప్రేమ ఎంతో గొప్పది.

ఐదు రోజులతో అసలు తృప్తి లేదు

జలజల పారే సెలయేటి పరుగది

వాన జల్లులా కురిసే ప్రేమ నురుగది

నన్ను వీడు క్షణం కన్నీటి మడుగది

ఆ చిట్టి మనసు కు అది సాధ్యమా

అని నా మనసు అడుగు

పాలబుగ్గల మీద కన్నీటి జాలు

ఆ చిన్ని మోము చూసి హృది ఎంతో కరుగు

P.BINDUSRI

B.A. SPL.TEL

గురువు ఒక స్నేహం

గురువు ఒక నమ్మకం

గురువు ఒక ధైర్యం

గురువు ఒక ప్రోత్సాహం

గురువు లేని లోకం

కానరాని చీకటి ప్రపంచం

అటువంటి గురువు

ప్రపంచానికి వెలుగునిచ్చి

విద్యార్థులకు జ్ఞాన బోధ చేసి

వారి కళల సాహకారానికి మార్గం చూపి

వారిని ఉన్నతంగా తీర్చిదిద్ది

దేశాభివృద్ధికి బాటలు వేసి

తన బాధ్యతలను నెరవేర్చిన గురువుకు వందనం

**S. ASHIYA BANU ( I BSC )**